# SOUTH CENTRAL RAILWAY MAZDOOR UNION

**CENTRAL OFFICE :: SECUNDERABAD**

**J.F.R.O.P.S / A.I.R.F. / S.C.R.M.U**

SCRMU

## CLARION CALL GIVEN BY J.F.R.O.P.S./A.I.R.F. FOR INDEFINITE STRKE

**STRIKE NOTICE ON: 19-03-2024**

**STRIKE COMMENCES ON: 01-05-2024**

Dear Comrades,

You are all aware, that, the JFROPS was formed with the intiative of leadership of AIRF on 21.01.2023 at New Delhi under the leadership of Com.Shiva Gopal Mishra ji, for "Scrapping of National Pension System (NPS) and Restoration of Old Pension Scheme (OPS)". The JFROPS met several times at New Delhi and organised several programmes such as Dharnas, Demonstrations etc. near Central Government offices, Railway establishments and State Government Offices. A Massive Rally was also held by the JFROPS at Ram Leela Maidan, New Delhi on 10-8-2023 in which lakhs of people have participated. A Memorandum was also submitted to Shri Narendra Modi, Hon'ble Prime Minister and Smt.Nirmala Sitaraman, Hon'ble Finance Minister urging "Scrapping of National Pension System (NPS) and Restoration of Old Pension Scheme (OPS)". The Central Government in its previous Budget session has announced appointment of a Committee under the Chairmanship of the Finance Secretary to look in to the National Pension System and the ways and means of it. This committee met twice for betterment of the National Pension System. The members of Standing Committee of NC JCM also met the above committee and stressed the need to scrap the NPS and to restore the OPS.

It is unfortunate, that, so far it is not known as to whether the above Committee has finalized its report and submitted its recommendations to the Central Government. The Central Government headed by the Hon'ble PM did not discuss the above issue either in the Cabinet meeting or in the Parliament Session.

From our experience, it is observed, that, the employees who joined service late on Compassionate Grounds or in Sports Quota and retired by putting in less service are getting a very little pension under the National Pension System.

We append below the cases of three retired staff who worked in Ordnance Factory and retired from service under NPS and getting a very meagre pension, which is not at all matching with the Pension rate under Old Pension Scheme:

| Name S/Shri | T.No. Per No. | Basic Pay | Total service | NPS Pension | Pension if they are under OPS |
|---|---|---|---|---|---|
| R.Ramachandran | 21048/9728 | Rs.30,500 | 13y/05m/01 day | Rs.2,417 | Rs.15,250 + DR |
| K.Bhaskar Rao | 101755 | Rs.34,300 | 15y/06m/16 days | Rs.2,506 | Rs.17,150 + DR |
| S.Sivasankaran | 881916 | Rs.56,900 | 17y/06m/11 days | Rs.4,900 | Rs.28,450 + DR |

While the Central Government is still continuing the NPS, some of the State Governments i.e. AAP Government in Punjab, Government of Rajasthan, Government of Himachal Pradesh etc. have restored the Old Pension Scheme. After restoring the Old Pension Scheme by these states, the Hon'ble FM, Government of India announced, that, the huge amounts accumulated in PFRDA will not be refunded to the State Governments and also warned, that, restoration of Old Pension Scheme is not desirable for the growth of the country.

It is unfortunate, that, the Ministry of Finance, Government of India which is thinking that Restoration of Old Pension Scheme is harmful to the Nation's economy on one side, is resorting to waival of loans obtained by the Multi-National Companies from the Banks on otherside, where several crores of rupees deposited by the public, declaring them as Non-performing assets. Those Economists, who opined, that, restoration of Old Pension Scheme is harmful for the Nation's economy, have kept mum on the above aspect.

The MPs and MLAs are getting huge pensions and are paid as many pensions as the number of times they get elected to a Public Office. They are exempted from Income Tax and other Taxes, where as the Government employees even though they serve the Nation for a period of 30 to 40 years or more are denied of exemption of Income Tax and other benefits as are being enjoyed by the MPs and MLAs etc. While the Retired Central Government employees are getting far less pension under NPS, the retired Public Representatives are enjoying free Air travel, free Telephone facility and lot of other privileges.

While maximum pension is being given to the Armed Forces, the pension being given to the employees of Railway and other Central Governments is far less. Moreover the Pension being granted to the employees after their retirement is being borne from the earnings of Railways and other departments and it is not a big burden if the Old Pension Scheme is restored.

We strongly demand Restoration of Old Pension Scheme, duly scrapping the National Pension System for the Railwaymen and other Central Government employees and if the Government of India does not yield to the demand of Railwaymen and other Central Government employees, there is no other go but to go on Indefinite Strike from **8-00 hrs. of 01-05-2024** onwards.

**The South Central Railway Mazdoor Union, an affiliate of All India Railwaymen's Federation will organize a huge procession on 19-3-2024 at 11-30 hrs. from its Central Office at Secunderabad to the General Manager's Office, Rail Nilayam, Secunderabad and serve the Strike Notice to the General Manager, S.C.Railway.**

All are requested to participate in the above programme and make it a grand success.

**JFROPS Zindabad**
**AIRF Zindabad**
**SCRMU Zindabad**
**Long live Workers Unity**

**K.Srinivas**
President/SCRMU

**Ch.Sankara Rao**
General Secretary/SCRMU

# సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్

SCRMU

## సెంట్రల్ ఆఫీసు, సికింద్రాబాద్

ప్రియమైన కార్మికులారా!

రైల్వే కార్మికులు మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పటివరకు 1960 మరియు 1968 సంవత్సరాలలో తమ ప్రధానమైన కోర్కెలు అనగా జీవన అవసరాలకు సరిపోయేంత కనీస వేతనం మరియు డి.ఏ. ఫార్ములా, డి.ఏ. కొరకు చారిత్రాత్మక సమ్మెను నిర్వహించటం జరిగింది. 1974వ సంవత్సరంలో రైల్వే కార్మికులు బోనస్‌కై చేసిన సమ్మె ఎన్నటికీ మరువలేనిది.

ఇప్పటివరకు స్వాతంత్ర్యం వచ్చి భారత ప్రభుత్వం ఏర్పడ్డ తదుపరి ఆలిండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ రైల్వే కార్మికుల ప్రధానమైన కోర్కెల సాధనకై నిర్వహించిన పై మూడు చారిత్రాత్మక సమ్మెలు విజయవంతం కావటం జరిగింది. అయితే కొన్ని సంస్థలు కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉండి సమ్మె చేస్తున్న కార్మికులను వెన్నుపోటు పొడవటం జరిగింది.

2003వ సంవత్సరంలో నాటి ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయిగారి నాయకత్వంలో ఏర్పడ్డ ప్రభుత్వం 01.01.2004 నుండి ఉద్యోగాలలో చేరిన వారికి ఆర్డినెన్స్ ద్వారా నూతన పింఛను విధానం (N.P.S.)ను అమలులోకి తీసుకువచ్చి పాత పింఛను విధానం (O.P.S.)ను రద్దు చేయటం జరిగింది. ఆ తరువాత 2004వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో ప్రధానమంత్రిగా ఎన్నుకోబడ్డ కాంగ్రెస్ పార్టీకి చెందిన డా॥మన్మోహన్ సింగ్‌గారి ప్రభుత్వం నూతన పింఛను విధానానికి సంబంధించి బిల్లు రూపంలో కాకుండా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా 2013 వరకు అమలుచేయటం జరిగింది. ఈ నూతన పింఛను విధానానికి చట్టబద్ధత లేదు. అయినా దుర్మార్గంగా ఈ నూతన పింఛను విధానాన్ని అమలుచేసి 2013వ సంవత్సరంలో అధికార కాంగ్రెస్ పార్టి మరియు ప్రతిపక్షంలోని భారతీయ జనతా పార్టీలు ఏకమై P.F.R.D.A. (N.P.S.) బిల్‌ను పార్లమెంట్‌లో ఆమోదించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలను పదవీ విరమణ అనంతరం మార్కెట్ సెక్టర్ చేతిలో పెట్టి, పార్లమెంట్ మరియు శాసనసభ్యులకు మాత్రమే పింఛను విధానాన్ని కొనసాగిస్తున్నారు. 5 సంవత్సరాలు అంతకన్నా తక్కువ కాలం పనిచేసినప్పటికీ పార్లమెంట్ సభ్యులు మరియు శాసనసభ్యులు పింఛను పొందుతున్నారు. ఎన్నిసార్లు గెలిచి M.P.లుగా, M.L.A. లుగా పనిచేసినా వారు పనిచేసిన కాలం ఆధారంగా వారి పింఛను పెరుగుతున్నది. వారు చనిపోయిన తదుపరి వారి కుటుంబసభ్యులు కూడా పింఛను పొందటం జరుగుతున్నది.

ప్రజల చేత 5 సంవత్సరాలకై ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు పింఛను పొందుతూ ఉంటే 30 నుండి 40 సంవత్సరాలు ఆ పైన ప్రజలకు సేవలందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు జీవావసరాలకు తగినంత పింఛను కూడా పొందటం లేదు. నూతన పింఛను విధానం ప్రవేశ పెట్టటం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలను, వారి పదవీ విరమణ అనంతరం మార్కెట్ సెక్టర్ చేతిలో పెట్టి ప్రభుత్వాలు పైశాచికానందం అనుభవిస్తున్నాయి.

M.P. లకు, M.L.A. లకు ఉచిత రవాణా, ఉచిత టెలిఫోను సౌకర్యం మరియు అనేక ఇతర రాయితీలు, ఆదాయపు పన్ను రాయితీలను కల్పించటం జరిగింది. దీనికి విరుద్ధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వారి వేతనం మరియు ఇతర అలవెన్సులపై ఆదాయపు పన్ను విధించటం జరుగుతున్నది. పదవీ విరమణ అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు నూతన పింఛను విధానం ప్రకారం పొందుచున్న కొంత సొమ్ముపై ఆదాయపు పన్ను, G.S.T. లను విధించటం జరుగుతున్నది. ఈవిధంగా పదవీ విరమణ పొందిన అనంతరం నూతన పింఛను విధానం ద్వారా స్వల్ప పింఛను పొందుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలను బలిచేయటం జరుగుతున్నది.

డిఫెన్సు, ఆర్డనెన్సు ఫ్యాక్టరీలలో పనిచేసి, పదవీ విరమణ పొంది నూతన పింఛను విధానం ద్వారా పింఛను పొందుతున్న ముగ్గురు ఉద్యోగులు పాత పింఛను విధానంలో పింఛను పొందినట్లయితే, వారి పింఛను వ్యత్యాసం ఎలా ఉంటుందో ఈ క్రింద ఉదహరిస్తున్నాము.

| పేరు | టి.నం. | మూల వేతనం | మొత్తం సర్వీసు | ఎన్.పి.ఎస్.లో వారు పొందుతున్న పింఛను | పాత పింఛను విధానంలో ఉన్నట్లయితే వారు పొందే పింఛను |
|---|---|---|---|---|---|
| ఆర్.రామచంద్రన్ | 21048/9728 | రూ. 30,500 | 13 సం॥రాల 5 నెలల 1 రోజు | రూ. 2,417 | రూ. 15,250+డి.ఆర్. |
| కె.భాస్కర్ రావు | 101755 | రూ. 34,300 | 15 సం॥రాల 6 నెలల 16 రోజులు | రూ. 2,506 | రూ. 17,150+డి.ఆర్. |
| ఎస్.శివశంకర్ | 881916 | రూ. 56,900 | 17 సం॥రాల 6 నెలల 11 రోజులు | రూ. 4,900 | రూ. 28,450+డి.ఆర్. |

దీనిని గమనించిన మన A.I.R.F. అన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలను ఆహ్వానించి 21.01.2023న J.F.R.O.P.S. ను ఏర్పరచి, పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని తీర్మానం చేయటం జరిగింది. తదుపరి కార్యాచరణలో భాగంగా J.F.R.O.P.S. పిలుపు మేరకు అనేక ప్రదర్శనలు, ధర్నాలు జరిపి తమ కోర్కెను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తేవడానికి కృషి చేయటం జరిగింది. అలాగే ది.10.08.2023న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో పెద్ద ఎత్తున లక్షలాది మందితో ప్రదర్శన జరిపి గౌరవనీయ ప్రధానమంత్రి మరియు గౌరవనీయ ఆర్థిక మంత్రి గారలకు నూతన పింఛను విధానం రద్దు కోరుతూ తీర్మానం కాపీని అందచేయటం జరిగింది.

కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖ యొక్క కార్యదర్శిగారి నాయకత్వంలో ఒక కమిటీ వేయటం జరుగగా, కమిటీ యొక్క నివేదికను ఇంతవరకు బహిర్గతం చేయకుండా, నూతన పింఛను విధానాన్ని రద్దుచేయకుండా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయటం జరుగుతున్నది. ఇది అత్యంత దురదృష్టకరమైన విషయం.

ది.28.02.2024న న్యూ ఢిల్లీలో సమావేశమైన J.F.R.O.P.S., ది.19.03.2024న సమ్మె నోటీసు ఇవ్వాలనీ, 01.05.2024 నుండి అనగా కార్మిక దినోత్సవం తేదీ నాటి నుండి దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెను నిర్వహించాలనీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంస్థలకు విజ్ఞప్తి చేయటం జరిగింది.

కావున 19.03.2024న సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్, రైల్వే ఉద్యోగులతో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గారికి సమ్మె నోటీసును అందజేయాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించి కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించని ఎడల రైల్వే మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ది.01.05.2024 ఉదయం 8 గంటల నుండి నిరవధిక సమ్మెకు సమాయత్తమై సమ్మెను జయప్రదం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.

ప్రజలు ఈ సమ్మెను దృష్టిలో పెట్టుకొని తమ తమ ప్రయణాలను రైల్వే ద్వారా కాకుండా ఇతర రవాణా మాధ్యమాల ద్వారా జరుపుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

**JFROPS జిందాబాద్ !**

**AIRF జిందాబాద్ !**

**SCRMU జిందాబాద్ !**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఐక్యత వర్థిల్లాలి !**

**కె.శ్రీనివాస్**
అధ్యక్షులు, **SCRMU**

**సిహెచ్.శంకరరావు**
ప్రధాన కార్యదర్శి, **SCRMU**